# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 16.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం।। 9618616110


# నారీశక్తి వందన

## మహిళల ఆకాంక్షల ప్రతిబింబం



- వడివడిగా మహిళా కోటా
- నారీశక్తి వందన అమలే లక్ష్యం
- 2029 ఎన్నికలకే ఈ చట్టం అమలు
- 3రోజులు..3 కీలక బిల్లులు
- నేటి నుంచే పార్లమెంట్ భేటీ

08లో..

**చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను సాధ్యమైనంత వేగంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో నేటి (గురువారం) నుంచి మూడు రోజుల పాటు పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా కొలువుదీర నున్నాయి. ఈ మూడు రోజుల్లో మూడు కీలక అంశాలపై చర్చించనున్నారు. సాధ్యమైనంత వేగంగా కోటా అమలు చేయడమే ఈ ప్రత్యేక భేటీ లక్ష్యమని కేంద్రం తెలిపింది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలని నిర్ణయించింది.**



### 1) జనాభా లెక్కలు :

మహిళా రిజర్వేషన్‌ను జనాభా లెక్కలతో సంబంధం లేకుండా అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. 2023 నాటి చట్టంలో జనాభా లెక్కల అనంతరమే అమలు చేయాలని పేర్కొన్నారు.ఇదే జరిగితే.. 2029 ఎన్నికల నాటికి రిజర్వేషన్ అమలు చేసే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో తాజాగా దీనిని సవరించనున్నారు.

### 2) సీట్ల పెంపు :

ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 సీట్లను 850కి పెంచాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది. వీటిలో 273 సీట్లను మహిళలకు రిజర్వ్ చేయనున్నారు. ఈ పెంపు ద్వారా ఇప్పుడున్న సీట్లలో కోత పడకుండా.. కొత్తగా మహిళలకు అవకాశం కల్పించవచ్చని కేంద్రం తలపోస్తోంది. దీనిని కూడా బిల్లు రూపంలో తీసుకురానున్నారు.

### 3) పునర్విభజన:

నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో 'నియోజకవర్గాల పునర్విభజన బిల్లు-2026'ను తీసుకురానుంది. అయితే.. ఈ విభజనకు 2011నాటి జనాభాల లెక్కలను ఆధారంగా చేసుకుని నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించ నున్నారు.దీనిపైనే తమిళనాడు, కేరళ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

### సభ్యులకు విప్ జారీ

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్, జేడీయూ పార్టీలు తమ సభ్యులకు విప్ జారీ చేశాయి. మూడు రోజుల సమావేశాలకు ఎంపీలు విధిగా హాజరు కావాలని స్పష్టం చేశాయి. మరోవైపు.. ప్రధాని మోదీ కూడా అన్ని పార్టీల ఎంపీలకు ఈ విషయంపై విజ్ఞప్తి చేశారు. "మహిళా రిజర్వేషన్ అనేది కేవలం శాసనపరమైన ప్రక్రియ మాత్రమే కాదు. ఇది కోట్లాది మంది మహిళల ఆకాంక్షలకు ప్రతిబింబం. దీనికి మద్దతుగా అందరూ కలిసి రావాలి." అని పిలుపునిచ్చారు. అయితే.. విపక్షాల వాదన భిన్నంగా ఉంది. రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తుండడం ఎన్నికలను ప్రభావితం చేయడమేనని కాంగ్రెస్ సహా పలు పార్టీలు ఆరోపిస్తున్నాయి.

### దేశంలో నక్సల్స్ ప్రభావిత

# జిల్లాలు లేవు

### అధికారికంగా ప్రకటించిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 :** దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు ఏవీ లేవని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారిక ప్రకటనలో తెలియజేసింది. భారత దేశంలో వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యూఈ) ఉద్భవించి ఐదు దశాబ్దాలకు పైగా గడిచిందని, ప్రస్తుతం వారి ప్రభావం దేశంలో ఎక్కడా లేదని కేంద్రం తెలిపింది.దేశంలో నక్సల్స్ ప్రభావం ఉన్న తొమ్మిది రాష్ట్రాలకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని తెలిపిందని అధికారులు వెల్లడించారు. 'దేశంలోని ఏ జిల్లా కూడా ఇకపై ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత క్యాటగిరీలో లేదు' అని ఆ ప్రకనటలో పేర్కొన్నది. కాగా, దేశాన్ని మావోయిస్టు రహితంగా తీర్చిదిద్దినట్టు హోం మంత్రి అమిత్ షా మార్చి 30న పార్లమెంట్‌లో ప్రకటించారు. దేశంలో నక్సలిజాన్ని మార్చి 31నాటికి అంతం చేయాలనే లక్ష్యంతో కేంద్రం నిర్వహించిన ఆపరేషన్ విజయవంతమైందని ఆయన చెప్పారు.

### బీహార్ సీఎంగా

# సమ్రాట్ చౌదరి ప్రమాణం



**పాట్నా :** బీహార్ 24వ ముఖ్యమంత్రిగా బీజేపీకి చెందిన సమ్రాట్ చౌదరి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ సయ్యద్ అత్ హస్నైన్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎం, జేడీ (యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రంలో తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సమ్రాట్ చౌదరికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవ పట్ల ఆయన అంకిత భావం, క్షేత్రస్థాయి అనుభవం రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా, ఇద్దరు జేడీ(యూ) నేతలు ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టవచ్చునని భావిస్తున్నారు. ఈ రోజు నుంచే తాను పనిలోకి దిగుతానని, ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ సీఎం నితీశ్ కుమార్ అభివృద్ధి చేసినా పాలనా విధానాలను రాష్ట్రంలో అనుసరిస్తానని చౌదరి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్

**రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావు కొనసాగింపు**

**పొలిట్‌బ్యూరోలో 29 మందికి చోటు**

**జాతీయ కమిటీలో 31.. రాష్ట్ర కమిటీలో 185 మంది**

**అమరావతి, ఏప్రిల్ 15 :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియమితులయ్యారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగనున్నారు. గత మహానాడులో జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఎన్నికైన విషయం తెలిసిందే. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాసరావునే కొనసాగించాలని నిర్ణయించారు. పార్టీ పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను బుధవారం ప్రకటించారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ కమిటీలో... జాతీయ ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురు, జాతీయ ఉపాధ్యక్షులుగా 18 మంది, జాతీయ అధికార ప్రతినిధులుగా 10 మందిని నియమించారు. రాష్ట్ర కమిటీలో.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఏడుగురు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 16 మంది, రాష్ట్ర అధికార ప్రతినిధులుగా 14 మంది, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేట ర్లుగా 10 మంది, రాష్ట్ర కార్యనిర్వా హక కార్యద ర్శులుగా 59 మంది, రాష్ట్ర కార్యద ర్శులుగా 77 మందిని నియమించారు.



# ఆర్‌సీబీ టాప్ షో

**జోష్ హాజిల్‌వుడ్ అదుర్స్**

**రాణించిన విరాట్ కోహ్లీ**

**లక్నోపై బెంగళూరు ఘన విజయం**



**బెంగళూరు:** ఐపీఎల్‌లో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) వరుస విజయాలతో దుమ్మురేపుతున్నది. రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో ఓటమి మినహాయిస్తే..ముంబై ఇండియన్స్‌ను వారి సొంతగడ్డపైనే మట్టికరిపించిన ఆర్‌సీబీ..లక్నో సూపర్‌జె యింట్స్ (ఎల్‌ఎస్‌జే) భరతం పట్టింది. చిన్నస్వామిలో గత ఓటములకు దీటైన ప్రతీకారం తీర్చుకుంటూ ఆర్‌సీబీ తొలిసారి విజయాన్నందుకుంది. బుధవారం కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య సాగిన పోరులో ఆర్‌సీబీ 5 వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో 8 పాయింట్లతో ఆర్‌సీబీ అగ్రస్థానంలోకి దూసుకెళ్లగా, లక్నో వరుసగా రెండో ఓటమితో ఏడో స్థానంలో కొనసాగుతున్నది. తొలుత హాజిల్‌వుడ్(4-0-20-1), రసిక్ సలామ్(4/24), భువనేశ్వర్(3/27) ధాటికి లక్నో 20 ఓవర్లలో 146 ఆలౌటైంది. మిచెల్ మార్ష్(40), ముకుల్ చౌదరి(39), ఆయూశ్ బదోని(38) ఒకింత ఆకట్టుకున్నా.. మిగతావారు ఘోరంగా విఫలమయ్యారు. పిచ్ పిరిస్థితులను చక్కగా సద్వినియోగం చేసుకుంటూ టాస్ గెలిచిన ఆర్‌సీబీ బౌలింగ్ ఎంచుకున్నది. కెప్టెన్ రిషబ్ పంత్(1), నికోలస్ పూరన్(1), అబ్దుల్ సమద్(0) సింగిల్ డిజిట్ స్కోర్లకు పరిమితమయ్యారు.ఆ తర్వాత 147 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన ఆర్‌సీబీ 15.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 149 పరుగులు చేసింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ(34 బంతుల్లో 49, 6ఫోర్లు, సిక్స్) పరుగు తేడాతో అర్ధసెంచరీ అవకాశాన్ని చేజార్చుకోగా, రజత్ పటిదార్(27), జితేశ్‌శర్మ (23) ఆకట్టుకున్నారు. ప్రిన్స్ యాదవ్ (3/32), అవేశ్‌ఖాన్ (2/23) రాణించారు. పొదుపైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన హాజిల్‌వుడ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

వాస్తవం



# 21న రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్

**రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రధానమైన డిమాండ్**

**ధర్నా కార్యక్రమంలో పాల్గొననున్న రెడ్డిలు**

**వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల గ్రామంలో బుధవారం రోజున రెడ్డి సంఘం నాయకుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. రెడ్డి నిరుపేద కుటుంబాలు రోజురోజుకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారమయ్యే ధ్యేయంగా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో అనేకసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళినా న్యాయం జరిగే పరిస్థితి లేదు 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు నేటి వరకు కూడా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కాలేని పరిస్థితి నెలకొన్నది అని కరపత్రం ఆవిష్కరణ చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**డిమాండ్స్ ఇవే...**

1) రాష్ట్రంలో ఐదు వేల కోట్ల రూపాయలతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

2) ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిరుపేద రెడ్డిలకు అందే విధంగా చూడాలి.

3) రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి.

4) భూమిలేని నిరుపేద రెడ్డి కుటుంబాలకు ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని ఇవ్వాలి.

5) ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రెడ్డి విద్యార్థులకు గురుకులాలు ఏర్పాటు చేయాలి.

6) ప్రతి గ్రామంలో రెడ్డి కమ్యూనిటీ హాల్ ను ప్రభుత్వమే నిర్మించాలి.

7) ఇల్లు లేని నిరుపేద రెడ్డిలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

ఈ కార్యక్రమంలో కొల్లా రాంరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గాల్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, యాల్ల ధర్మారెడ్డి, మల్లారెడ్డి సత్తిరెడ్డి రాజిరెడ్డి గ్రామములోని రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవు దూడపై చిరుత దాడి : దూడ మృతి

**పోతిరెడ్డి పల్లెలో చిరుత కలకలం**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డి పల్లె గ్రామంలో చిరుత దాడి ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన సదుల పూర్ణకు చెందిన దూడపై చిరుత దాడి చేసి చంపి తినడం జరిగింది.గ్రామ శివారు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న సదుల పూర్ణ తమ గుడిసె వద్ద గేదె, దూడను కట్టివేశారు. అయితే తెల్లవారుజామున లేచి చూసే సరికి దూడ మృతి చెందగా, దాని శరీరంపై చిరుత దాడి ఆనవాళ్లు కనిపించాయి.ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో చిరుత సంచారం ఉందనే వార్తతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.చిరుతను పట్టుకోవాలని, గ్రామ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని అటవీ శాఖ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ప్రారంభం




**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి, స్థానిక ఎస్సై రాహుల్ రెడ్డి ప్రారంభించారు.వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, పాద చారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ, దాహార్తిని తీర్చే ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా..**

**వాస్తవం : జైపూర్ , ఏప్రిల్ 15**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్‌లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో జైపూర్ సిఐ నవీన్, ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ ..అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జోన్ డీసీపీ ఏ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులతో మాట్లాడారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలను నేర్చుకుని పాటించడం చాలా ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ రూల్స్‌ను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ , సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ఈ నియమాలను కేవలం మనమే పాటించడం కాకుండా, కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు కూడా వివరించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతపై వివరించారు, ప్రతి ఒక్కరూ నియమాలను గౌరవించి పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా వ్యక్తిగతంగా, కుటుంబ స్థాయిలోనే కాకుండా సమాజం మరియు రాష్ట్రానికి కూడా మేలు జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలు పై డ్రాయింగ్ వేయగా సిపి డిసిపిలు వాటిని పరిశీలించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు పోస్ట్ కార్డు ద్వారా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు ధరించాలని ట్రాఫిక్ నియమాలు పాటించాలని రహదారి క్రమశిక్షణ కలిగి ప్రవర్తించాలని పోస్ట్ కార్డు రాసి తల్లిదండ్రులకు పంపించారు. అదేవిదంగా ట్రాఫిక్ నియమాలు రహదారి భద్రత నియమాలను పాటిస్తామని అదేవిధంగా కుటుంబ సభ్యులతో పాటించేలా చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# కంటి వైద్యశిబిరం

**వేంపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**



**వాస్తవం: ముప్కాల్:** మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామంలో బుధవారం రోజు ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు గ్రామంలో 50 మందికి పైగా కంటి పరీక్షలు చేపట్టారు. వైద్య పరీక్షల అనంతరం కంటిచూపు లోపంతో ఉన్నవారిని గుర్తించారు. అట్టి వారికి ఆపరేషన్లు చేసి కంటి అద్దాలు అందజేస్తామని లయన్స్ క్లబ్ ఆర్గనైజేషన్ సభ్యులు చాకు లింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ యాదవ్, వేంపల్లి పాలక వర్గం సభ్యులు, నాగం పేట్ సర్పంచ్ దాసరి గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రభుత్వ పథకాలకు నిబంధనలకు అనుగుణంగా అర్హులను ఎంపిక చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన "డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ" సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల, మండల స్థాయిలో లక్ష్యాల కేటాయింపు అన్నీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జనరల్ మేనేజర్ (జిల్లా పరిశ్రమలు) హనుమంతు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

**వాస్తవం: ముప్కాల్ :** సమర్థ విద్య కోసం బడ్జెట్ పాఠశాలల సదస్సు బడ్జెట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సదస్సు బాల్కొండలోని భాష్యం పాఠశాలలో బుధవారం రోజున జరిగింది. ఈ సదస్సులో బడ్జెట్ స్కూల్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ షఫీ మాట్లాడుతూ మన విద్యా సంస్థల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి, విద్యతో పాటుగా విద్యార్థుల్లో సంస్కారం అలవడే విధంగా వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బృహత్తరమైన, గురుతరమైన బాధ్యత మన పైన ఉందని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు అనుగుణంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో మన రాష్ట్రంలో సుమారు 48 లక్షల మంది విద్యార్థులు అంటే 65% వరకు విద్యను అభ్యసిస్తున్నారని, నాణ్యమైన, ఉత్తమ విద్యను అందిస్తున్న ఇటువంటి విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరకుండా ఆయా గ్రామ వీడీసీలు అడ్డుకుంటున్నాయని ఇది సరికాదని డాక్టర్ షఫీ అన్నారు. మరియు మన రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో సుమారు రెండు లక్షల మంది వరకు బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని వారికి ఆరోగ్య బీమా వర్తించే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వం,ప్రభుత్వ ఉద్యోగులు, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 60 పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఇంకా ఈ విద్యా సదస్సులో జిల్లా అధ్యక్షులు ఛతురస్త గిరి, ప్రధాన కార్యదర్శి బాలి రవీందర్, కోశాధికారి హరీష్,బాల్కొండ మండలం ప్రయివేట్ స్కూల్ అధ్యక్షులు సత్యనారాయణ, సెక్రటరీ భూస రత్నాకర్, ట్రెసరర్ హాజ్ మత్ పాషా,ఎస్ గిరిబాబు, ఆశన్న, చంద్రశేఖర్, నాగేష్, వెంకట్ గౌడ్, రాజేశ్వర్ ,నవీన్ పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు

# కలెక్టర్ అభినందనలు



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)విద్యార్థులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ బీపీసీలో కీర్తన 436/440, మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీలో బి మమత 466/470, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీలో జి మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూలో ఎల్ శృతికి 490 /500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, మర్రిపల్లి కేజీబీవీలో జి శ్యామల ఎంపీ సీలో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లీడర్లతోనే పనులు

## సామాన్య ప్రజల దరఖాస్తులకు రోజుల తరబడి ఆలస్యం

**వాస్తవం : చిగురుమామిడి:**

ప్రజా ప్రభుత్వంలో మండల రెవెన్యూ కార్యాలయం,మండల ప్రజా పరిషత్ కార్యాలయం,వ్యవసాయ అధికారి కార్యాలయం వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో సామాన్య ప్రజలకు కష్టాలే ఎదురవుతున్నాయని అధికారుల పని తీరును చూస్తే చాలా స్పష్టంగా కనబడుతోంది. పెన్షన్, కళ్యాణ లక్ష్మీ,ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,ఇండ్ల పర్మిషన్, భూముల రిజిస్ట్రేషన్ వంటి మొదలైన సంక్షేమ పథకాలే కానీ ఇక రెవెన్యూ అధికారులు ధృవీకరించే కులం ఆదాయం బర్త్ రెసిడెన్సి వంటి వివిధ ధ్రువ పత్రాలకు దరఖాస్తులు చేసుకొని ఆ ధ్రువ పత్రాలు పొందుకోవడానికి సామాన్య ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగడమే అవుతుందని సకాలంలో పనులు కావడం లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ధ్రువ పత్రాల ఆలస్యం గురించి అధికారులను అడిగితే కుంటి సాకులు చెప్పడంతోనే సరిపోతుందంటున్నారు.అదే కార్యాలయాలకు మండలంలో పెంపొందిన లీడర్లు ప్రజా ప్రతినిధులు వెళితే వారికి సంబంధించిన వారు వెళ్ళినా స్వాగత మర్యాదలతో వివిధ పనులు తొందరగానే చేస్తున్నారని ఆయా గ్రామాలకు చెందిన ప్రజల నోట మాటలు వినబడుతున్నాయి.ఇక కార్యాలయాల సిబ్బంది సామాన్యులు వెళితే సారు ఇప్పుడు పని బిజీలో ఉన్నారని గేటు ముందే నిలబెట్టడం జరుగుతుంది,లీడర్లు ప్రజా ప్రతినిధులు ఏ కార్యాలయం వెళ్ళినా అక్కడి సిబ్బంది,అధికారులు గంటల వ్యవధిలో వారి పనులు చేస్తున్నారని అదే సామాన్యులకు మాత్రం విచారణల పేరుతో ఆలస్యం చేయడం జరుగుతుందని వాపోతున్నారు.సామాన్య ప్రజలు ప్రతి దరఖాస్తుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పన్నులు చెల్లిస్తున్నారని ఇది గ్రహించకుండా కొందరు అధికారులు పేరు మోసిన లీడర్ల పనులు త్వరగా పూర్తి చేస్తున్నారు.సామాన్య ప్రజల వివిధ దరఖాస్తులను అధికారుల పరిశీలన విచారణల పేరుతో ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# అగ్నిమాపక వారోత్సవాలలో అగ్ని నివారణ కరపత్రాలు పంపిణీ



**వాస్తవం : ఆందోల్**

జోగిపేట అగ్నిమాపక కేంద్రం వారి ఆధ్వర్యంలో అగ్ని నివారణ గోడ పత్రికలు విడుదల చేశారు. అగ్నిమాపక వారోత్సవాలలోభాగంగా జోగిపేట అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రిక్షా కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ లో, జోగిపేట కూరగాయల మార్కెట్లో అగ్ని నివారక అవగాహన కల్పించే గోడపత్రికలు, కరపత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రభుత్వ ధ్యేయం

## ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్

## రోడ్డు ప్రమాదాలు,భద్రతపై అవగాహన

**వాస్తవం : చిగురుమామిడి:**

వాహనదారులు,యువత వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్-అలీవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాలు,వాటి నియంత్రణ,మైనర్ డ్రైవింగ్,అతి వేగం,రాంగ్ రూట్ డ్రైవింగ్,నిర్లక్ష్యపు డ్రైవింగ్,ట్రిపుల్ రైడ్, విత్అౌట్ సీటు బెల్ట్ అండ్ హెల్మెట్,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వలన జరిగే అనర్థాలు,వాటి వలన చట్ట పరంగా ఎదుర్కొనే చర్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వేర్ హెల్మెట్ డాడ్ బై వన్ ఫర్ మామ్ అండ్ మీ అను పోస్టర్‌ను పాఠశాల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డార్విన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుండే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరం

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతిని)**

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అలవరచుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చనే లక్ష్యంతో అరైవ్.... అలైవ్. కార్యక్రమం కింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు మూడవ రోజు బుధవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు డియర్ పేరెంట్స్, ప్లీజ్ బై ఏ హెల్మెట్ ఫర్ మీ అండ్ మామ్ అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపే టప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ చర్యల ద్వారా వాహనదారుల్లో అప్రమత్తత పెరిగి రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని అధికారులు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ భద్రతతో ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**సురక్షితంగా ఇంటికి చేరుకోండి**

**ప్రమాదాలు విధి కాదు..మన నిర్లక్ష్య ఫలితమే**

**ఒకరి నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది**

**ప్రజల ప్రాణాల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం**

**ఐజి చంద్రశేఖర్ రెడ్డి**









**వాస్తవం:మనోహరాబాద్:** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా మనో హరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో బుధవారం మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ ఆధ్వ ర్యంలో 'అరైవ్..అలైవ్' అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి,మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్,ఎస్పీ డివి శ్రీనివాస్ రావు,డీఎస్పీ నరేందర్ గౌడ్ లు హాజరయ్యారు.వీరిని సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్,ఉప సర్పంచ్ వీరబో యిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లు పుష్ప గుచ్ఛం,పూల మొక్కలు అందజేసి శాలు వాలతో సత్కరిస్తూ ఘన స్వాగతం పలికారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి-ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత పై అవ గాహన సద స్సు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఐ జి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమా దాలను తగ్గించవచ్చని అన్నారు.నిర్లక్ష్యపు డ్రైవింగ్,అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కార ణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నా యని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదా లకు ఎక్కువగా గురవుతున్నారని,హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నా యని పేర్కొన్నారు.హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకో వచ్చని స్పష్టం చేశా రు.ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని,ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుం బం ఆర్థికంగా, మానసి కంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. ప్రమాదం ముంద స్తుగా చెప్పి రాదు అనే విషయాన్ని గుర్తుం చుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. అనం తరం గ్రామపంచాయతీ సిబ్బందికి,గ్రామ స్తులకు హెల్మెట్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐ లు,రంగ కృష్ణ,సందీప్ రెడ్డిలు,ఎస్సై సుభాష్ గౌడ్, ఆర్డీవో జయచంద్ర రెడ్డి,తహసిల్దార్ ఆంజ నేయులు,ఎంపీ ఓ శ్రీనివా సరెడ్డి,పంచాయతీ సెక్రెటరీ ప్రియాం క,పాలకవర్గ సభ్యులు, అధికారులు,ఆటో యూనియన్ కార్మికు లు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు,గ్రామ స్తులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలను బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయించాలి

**అంగన్వాడి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి జి. పద్మ**

**చర్ల : వాస్తవం**




అంగన్‌వాడీలను కేవలం వారి పౌష్టికా హారం, శిశు సంక్షేమ విధులకు మా త్రమే పరిమితం చేయాలని బిఎల్‌వో (బి ఎల్ ఓ - బూత్ లెవెల్ ఆఫీసర్ ) విధుల నుంచి మినహాయించాలని తె లంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హె ల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వ ర్యంలో చర్ల ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా అనంతరం ఎమ్మార్వోకి బుధవా రం వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భం గా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ ఒకపక్క ఐసిడిఎస్ పను లు మరోపక్క బిఎల్ఓ డ్యూటీలు చేస్తు న్నారని ఇన్ని పనులు చేసినా అంగన్వాడీలకు 2024 నుండి చేసిన డ బ్బులు చెల్లించకపోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి 2024 నుండి పెండింగ్లో ఉన్న బిఎల్ఓ డబ్బులు ఇవ్వాలని బి ఎల్ వో డ్యూటీలు ఇతర డిపార్ట్మెంట్‌కు మినా యించాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో మచ్చ రామారావు అంగ న్వాడి సిఐటియు మండల కన్వీనర్ పా యం రాధాకుమారి, అంగన్వాడి రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం విజయశీల తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**వాస్తవం: ఎల్లారెడ్డిపేట:**



ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో అక్ర మంగా రేషన్ బియ్యం తర లిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. నారాయణ పూర్‌కు చెందిన వనరాసి కనకయ్య ఓమినీ మినీ వా హనంలో ప్రభుత్వం పం పిణీ చేసే రేషన్ బియ్యాన్ని అను మతి లేకుండా తరలిస్తున్న సమయంలో గొల్లపల్లి బస్ స్టాప్ వద్ద పట్టుకున్నారు.ఈ సం దర్భంగా సుమారు 07 క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీ సులు సీజ్ చేశారు. నిందితుడిని వాహనంతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై కె. రాహుల్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పోలీసులు రహదారి పక్కన ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పా టు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సూచికలు డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపడానికి ఉపయోగ పడతాయని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు సూ చించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించి, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సిరిసిల్ల డీఎస్పీ కె. నాగేంద్ర చారి, ఎల్లారెడ్డిపేట సీఐ ఓ. వెంకటేష్, ఎస్సై కె. రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి కేటీఆర్‌ను ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో 23, 24, 25 వ తేదీలలో నిర్వహించే పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యా ణ మహోత్సవానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను పత్రిక ఇచ్చి ఆహ్వానించిన ముది రాజ్ సంఘం నాయకులు.ఆహ్వాన పత్రిక ఇచ్చిన వారి లో మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, ముదిరాజ్ సంఘం జి ల్లా సంయుక్త కార్యదర్శి జంగపెల్లి శేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రంగు అంజయ్య, పెడతనపెల్లి మల్లేశంలు ఉన్నారు.

## బీమా చెక్కుల పంపిణీ



**వాస్తవం : లక్ష్మణ చందా :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లక్ష్మణ్ చందాలో వ్యవసాయ ఋణం తీసుకున్న రైతులు పటేల్ రాజేశ్వర్ (బోరిగం) , గడ్డం సాయిరెడ్డి( లక్ష్మణచందా), మెట్టు ముత్యవ్వ (పీచర), గ్రామాలకు చెందిన రైతులు మరణించి నందును ఒక్క కుటుంబానికి 200000/- రూ బీమా చొప్పున 600000 రూపాయల బీమా చెక్కుల ను సుజాత అందజేశారు. రైతులకు సంఘం అన్ని విధాల అండగా ఉంటుందని రైతులు అందరూ విదిగా తమ ఆధార్ వివరాలను సంఘంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, చైతన్య సంఘ కార్యదర్శి వజీర్ పాష , శ్రీనివాస్ సంఘ సిబ్బంది రమణ, నర్సయ్య, సతీష్, సాయి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు

**సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి**

**వాస్తవం: సిరిసిల్ల**




ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్,రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో బుధవారం రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డిఎస్పీ కె నాగేంద్ర చారి మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు స్వీయక్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచన్నారు. రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో మనం చేసే చిన్న చిన్న తప్పిదాలు మనతో పాటు ఎదుటివారిని కుటుంబాలని రోడ్డుపై పడేయచ్చని,ట్రాఫిక్ నింబంధనలు ఉన్నదని, మీ రక్షణ కోసమే అని ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయారక్షణార్ధం హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనాలు నడిపే సమ యాల్లో మొబైల్ ఫోన్ వడాద్దని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్ర మంలో సిరిసిల్ల పట్టణ సిఐ శ్రీనివాస్, ట్రాఫిక్ ఆర్ఐ సురేష్, ఎస్ఐ శ్రీకాంత్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, ఎంవిఐ పృథ్వీ ధర్, పోలీస్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి
# మంత్రి వివేక్ ఘున నివాళి



**వాస్తవం: చెన్నూర్ ఆర్సీ**

పట్టణంలోనీ పాత బస్ స్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.పోలీసుల ఆధ్వర్యంలో అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు భారతదేశం ఆదర్శ దేశంగా నిలుస్తుందని అన్నారు.32 డిగ్రీలను సంపాదించిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్.లండన్ స్కూల్ ఆఫ్ ఎకామిక్స్‌లో చదివి పాస్ అయిన దేశంలోనే మొట్ట మొదటి వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.దేశ స్వాతంత్ర్య సమయంలో స్వాతంత్ర్యం కావాలని కొట్లాడుతుంటే.. అంబేద్కర్ దళితులకు స్వాతంత్ర్యం కావాలని కొట్లాడారన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగుతున్నదన్నారు.

# తెలంగాణ యువతకు జర్మనీ దేశ తీపి కబురు

**విదేశీ ఉద్యోగాలపై**
**మంత్రి వివేక్ కీలక ప్రకటన**

**వాస్తవం : మందమర్రి :**



మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో బుధవారం రోజున కార్మిక , గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడుతూ.. టాంకామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జర్మనీ వంటి దేశాల్లో భారీగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని, తెలంగాణ యువత ఆ.. అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జర్మనీలో ప్రతి సంవత్సరం సుమారు 5 లక్షల ఉద్యోగాల అవసరం ఉందని, అందుకు అనుగుణంగా ప్రతి ఏడాది 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏటీసీల ద్వారా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం 4,000 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. టాంకామ్ ద్వారా నాలుగు నెలల్లోనే జర్మన్ భాష శిక్షణ అందిస్తామని, ప్రైవేటు ఏజెన్సీల మోసాలకు గురికాకుండా..యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విదేశాల్లో భారతీయులకు మంచి పేరు ఉందని, అక్కడి చట్టాలను గౌరవిస్తూ కష్టపడి పనిచేస్తారని గుర్తు చేశారు. నెలకు 2 లక్షలకు పైగా వేతనాలు పొందే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెందుతుందని తెలిపారు. స్థానిక నిరుద్యోగ యువత టాంకామ్ అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.తెలంగాణ గిగ్ వర్కర్స్ యాక్ట్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. మందమర్రి ప్రాంత ప్రజలు అదేవిధంగా నిరుద్యోగ యువత మా (వాస్తవం) ప్రతినిధితో పై విషయంపై ఇలా స్పందించారు. మందమర్రి ప్రాంతం బొగ్గు బావులు మూతబడి ఇక్కడి ప్రజలు జీవనోపాధి కోల్పోయి ఈ ప్రాంతాన్ని వదిలి వెళ్లే దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంటే .. మా మందమర్రి ప్రాంతంలో ఒక నూతన కంపెనీని ప్రారంభించి, ఇక్కడి నిరుద్యోగ యువతకు జీవనోపాధి ఇస్తారనుకుంటే ,దేశం గాని దేశం వెళ్లాలంటూ ..ఇక్కడ ఉద్యోగాలు లేవు, కొత్త కంపెనీలు స్థాపించేది లేదు, బయటి దేశాలకు వెళ్ళవలసిందే.. తల్లిదండ్రులకు భార్య పిల్లలకు, పుట్టి పెరిగిన ప్రాంతానికి సుదూరంగా వెళ్లాలంటూ పరోక్షంగా సూచనలిస్తున్నారంటూ వాపోతున్నారు. సింగరేణి ప్రాంతం మొత్తం తన ఉనికిని కోల్పోతుంది. ఒక దేశాభివృద్ధికి గాని ..ఆ ప్రాంత వికాసానికి యువత శక్తి ,సామర్థ్యాలు వారి మేధస్సు చాలా అవసరం .. అలాంటి యువశక్తిని పరాయి దేశానికి పయనంకమ్మని పక్క దేశ అభివృద్ధిలో ఈ ప్రాంత యువతను భాగస్వామ్యం చేయడమేంటంటూ బహి రంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ,ఎంపీ ఒక్కసారి పునరాలోచన చేసుకొని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంతంలో నూతన కంపెనీని స్థాపించి అందులో దాదాపు 40 వేల మంది నిరుద్యోగులకు ఉద్యో గాలు ఇస్తానన్న మాట నిలబెట్టు కోకుండా.. కొత్త కథకు తెర లేపడం సబబు కాదు అంటున్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన
# విద్యార్థులకు సన్మానం



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామం నుండి ఇతర కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ తరగతులు చదువుతు ఇటీవల ప్రభుత్వం వెలువరించిన ఫలితాల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆశిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొజ్జ మల్లేశం బుధవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొజ్జ మల్లేశం మాట్లాడుతూ.... మా గ్రామ విద్యార్థులు పల్లెటూరు నుండి చదువు కోసం కళాశాల్లల్లో చేరి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు బొజ్జ మమత (466/470), కటుకూరి ప్రణవ్ తేజ్ (465/470) రాష్ట్ర స్థాయి ప్రతి భను కనబరిచారని, అదేవిధంగా పన్నెండు మంది మిగతా విద్యా ర్థులు కూడా మంచి ఫలితాలతో గ్రామానికి మండలానికి మంచి పేరు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు శ్రీకాంత్, నాతి రాజవ్వ పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో రోడ్డు భద్రతపై అవగాహన



**వాస్తవం : చందుర్తి:** రోడ్డు ప్రమాదాలను అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలు ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ‘అరైవ్–అలైవ్’ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పోలీసు అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారన్నారు.

# మహనీయుల జయంతిని మద్య నిషేధ దినంగా ప్రకటించాలి

**గుర్రంపల్లి శామల్ రాజ్**

**వాస్తవం : రాజేంద్రనగర్**



గాంధీ జయంతి రోజున మద్యం షాపుల బంద్ పాటించి పూలే, అంబేద్కర్ జయంతి రోజులలో వైన్ షాపుల నిర్వహణ విడ్డూరంగా ఉందని తెలంగాణ బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రంపల్లి శామల్ రాజ్ అన్నారు. అంబేద్కర్ జయంతి రోజున మద్యం అమ్మకాలు కొనసాగాయని తెలిపారు. ఇది మహనీయులను అవమానపరచడమే అని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ఓట్ల కోసమే పూలే, అంబేద్కర్ మహనీయులను గౌరవిస్తున్నట్లు పాలకులు నటిస్తున్నారని ఆరోపించారు. ఇకముందు మహనీయుల జయంతి రోజున మద్యం విక్రయాలు జరగకుండా ఆదేశాలు జారీ చేయాలని శామల్ రాజ్ ప్రభుత్వాన్ని కోరారు.

# కార్మికుల సమస్యలను గాలికొదిలేసిన ప్రభుత్వం

## సీతారాం ధూళిపాళ



**వాస్తవం : రాజేంద్రనగర్**

న్యాయం సంక్షేమం పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కార్మికుల నిజమైన సమస్యలను పట్టించుకోకుండా గాలికొదిలేయడం సిగ్గుచేటని మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. బుధవారం నార్సింగ్‌లోని విద్యుత్ శాఖ డి ఈ కార్యాలయం వద్ద ఆర్టిజన్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ... సేవల రెగ్యులరైజేషన్, సమాన వేతనాలు, అలవెన్సును కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19 వేల మంది కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారన్నారు. న్యాయబద్ధమైన హక్కులు, గౌరవం కోసం చేపట్టిన సమ్మె 8వ రోజుకి చేరుకుందన్నారు. కార్మికుల సమస్యలపై డి ఈ కార్యాలయంలో విచారించగా కొంతమంది కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. దీనికి తోడు దౌర్జన్యంగా ఎస్మా యాక్టును ప్రయోగించడం కక్షపూరిత ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో కార్మికులు ప్రమాద బీమా ప్రయోజనాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం కార్మికులను ప్రత్యక్షంగా మానసిక వేదనకు గురి చేస్తున్నట్లుగా రాష్ట్రంలో పరిస్థితులు దాపురించాయని వాపోయారు. కార్మి కులకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి ఎస్మాను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, శ్రీకాంత్, కిరణ్, ఆరిఫ్, మహమ్మద్, శ్రీధర్, సుమనలిని, దేవి ప్రియ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పారిశుద్ధ్యం..పరిసరాల పరిశుద్ధం

## తోకల శ్రీనివాస్ రెడ్డి



**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రతిరోజు కార్మికులు చేసే పారిశుద్ధ్య పనులతో పరిసరాలు పరిశుద్ధంగా ఉంటున్నాయని వారి కష్టాన్ని గుర్తించి గౌరవించినప్పుడే అసలైన సత్కారం చేకూరుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోద పాం డు యాదవ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమం జరిగింది. పల్లె చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పారిశుద్ధ్య కార్మికులు వారి ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తించడం వెలకట్టలేనిదన్నారు. ప్రతి రోజు పరిసరాల పరిశుభ్రతలో కార్మికుల సేవ మరువలేనిదని అన్నారు. వారి కష్టాన్ని గుర్తించి, గౌరవిస్తూ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల జవాన్ శేఖర్, కార్మికులు, బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్దన్, కృష్ణా, సంతు గౌడ్, వెంకటరమణ, గుప్తా, బబ్లు, నరసింహ, మజర్, సురేష్, శంకర్ రెడ్డి, రామారావు, శేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పుట్టినరోజుకు హెల్మెట్ బహుమతిగా ఇచ్చినప్పుడే బాధ్యత పెరుగుతుంది

## ఏసిపి సదానందం, ఎస్సై లక్ష్మారెడ్డి



**వాస్తవం : హుస్నాబాద్ :**

పిల్లలు పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నప్పుడు తల్లిదండ్రులకు హెల్మెట్ బహుమతిగా ఇచ్చినప్పుడే రోడ్డు భద్రతపై అవగాహన పెరుగుతుందని హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఎస్సై లక్ష్మారెడ్డిలు అన్నారు. పట్టణంలోని సెయింట్ జోసెఫ్‌లో ఏసీపీ సదానందం, మాంటిస్సోరి, సివి రామన్ పాఠశాలల్లో ఎస్సై లక్ష్మారెడ్డి విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. అరైవ్ – అలైవ్ లో భాగంగా "చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ" కార్యక్రమం బుధవారం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ ఏసీపీ సౌదారపు సదానందం, ఎస్సై లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.పిల్లలు కేవలం తమ భద్రతకే కాకుండా, తమ తల్లిదండ్రుల బాధ్యతను కూడా గుర్తుచేసే పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా పుట్టినరోజు వేడుకల సందర్భంగా తల్లిదండ్రులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని, దీని ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని అలాగే హెల్మెట్ లేని ప్రయాణం చేయవద్దని, ఇది పిల్లలు ప్రత్యేకంగా గుర్తు ఎరగాలని సూచించారు. అలాగే స్కూల్ బస్ డ్రైవర్ లు, క్లీనర్లు కూడా విద్యార్థిని విద్యార్థుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు,పాల్గొన్నారు.

# ఇటుక కార్మికులకు అవగాహన



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మండలం సంకపల్లి గ్రామంలో బుధవారం ఇటుక బట్టీల వద్ద పనిచేసే కార్మికుల కోసం మత్తు పదార్థాల వినియోగం, మానసిక ఆరోగ్యం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రవీణ్, హన్మాజిపేట వైద్యాధికారి డాక్టర్ దివ్య సంయుక్తంగా కార్మికులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ.... మద్యం, గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరమని, ఇవి శారీరక, మానసిక సమస్యలకు దారి తీస్తాయని తెలిపారు. ముఖ్యంగా కార్మికులు వీటికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు.డాక్టర్ దివ్య మాట్లాడుతూ... ప్రతిరోజు జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఒత్తిడిని తగ్గించుకోవడానికి సరైన నిద్ర, సమతుల ఆహారం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డివేని పరుశురాములు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూలవాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనిఖీ

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు**
**వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు**



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలవాగు ఇసుక రీచ్‌ను పట్టణ సిఐ వీరప్రసాద్ తో కలిసి డీఎస్పీ శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికార నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు.ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని డీఎస్పీ శ్రీనివాసులు స్పష్టం చేశారు.


మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190


మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# పెరుగు రాజన్నకుంటపై తహసిల్దార్‌కు వినతి

**ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని రాగుల సతీష్ వినతి**

**వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి**

సిద్దిపేట జిల్లాకోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పరిధిలో ఉన్న పెరుగురాజన్నకుంట ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన రాగుల సతీష్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నెం. 369లో సుమారు 29 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు ప్రస్తుతం ఆక్రమణల కారణంగా దాదాపు 9 ఎకరాలకు కుదించుకుపోయిందని తెలిపారు. కొంత మంది వ్యక్తులు చెరువు భూమిని ఆక్రమించి వ్యవసాయం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించి హద్దులు నిర్ణయించి ఆక్రమణదారులను గుర్తించినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.ఇందులో భాగంగా గ్రామానికి




చెందిన పెరుగు సురేందర్ రెడ్డి సుమారు 10 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించి చేపల చెరువులు, మామిడి తోటలు ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపించారు. అలాగే సర్వే నెం. 400/9లో ఆయన తండ్రి పెరుగు గాల్ రెడ్డి 3 ఎకరాలు 20 గుంటల భూమి తోటపల్లి రిజర్వాయర్ కాలువలో భాగంగా వెళ్లిపోవడంతో ప్రభుత్వం నుంచి రూ. 7,35,000 పరిహారం పొందినప్పటికీ, అదే భూమిని తిరిగి ఆన్లైన్‌లో నమోదు చేసి గత పదేళ్లుగా రైతుబంధు సాయం పొందుతున్నారని వినతిపత్రంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మోసం చేసిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైతుబంధు కింద పొందిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని కోరారు. అదేవిధంగా ఆక్రమణకు గురైన పెరుగురాజన్నకుంటకు వెంటనే హద్దులు నిర్ణయించి, చెరువును రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

### యాజమాన్యం, ప్రైవేటు డ్రైవర్ల

# చర్చలు సఫలం

**వాస్తవం : హుస్నాబాద్ :**

జీతాలు పెంచమని ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు కోరడంతో బస్సు డ్రైవర్ పై యాజమాన్యం (ఓనర్లు) బుధవారం దాడికి దిగిన విషయం విధితమే. కాగా ఈ నేపథ్యంలో బుధవారం ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు ఆర్టీసీ డిపో ఎదుట బస్సులు నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. దీనికి తోడు సిపిఐ, బీఎస్పీ పార్టీలు ప్రైవేటు ఆర్టీసీ డ్రైవర్ల పై దాడిని ఖండించాయి. అయితే ఈ విషయాన్ని కొలిక్కి తీసుకురావడానికి యాజమాన్యం తరపున హైయర్ బస్ ప్రెసిడెంట్ మొగిలి మరియు ఆర్టీసీ ప్రైవేటు డ్రైవర్ల ప్రెసిడెంట్ సురేష్ ల మధ్య చర్చలు సిద్దిపేట రోడ్డులో గల పౌల్ట్రీ ఫామ్ లో సాగాయి. చర్చల అనంతరం యాజమాన్యం ఎక్స్ ప్రెస్ నడిపే డ్రైవర్లకు రూ.3000, ఆర్డినరీ బస్సులు నడిపే డ్రైవర్లకు రూ.2000 పెంచినట్లు ప్రకటించాయి. కాగా ఇందులో 45 మందికి పైగా ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు. కానీ జీతం అడిగినందుకు యాజమాన్యం, ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన విషయంపై కొలిక్కి రాకపోవడం గమనార్హం.

# వి జే జే సి విజయోత్సవ సభ



**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రభంజనం సృష్టించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణానగర్‌లోని విజ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు . బుధవారం కళాశాల ఆవరణలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు కాలేజీ యాజమాన్యం. ఈ విజయోత్సవ సభలో కళాశాల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్ బాబు, జనరల్ సెక్రటరీ కోడె దుర్గ ప్రసాద్, ఛైర్మెన్ వి జే జే సి చెరుకూరి అమృత రామ్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ పి. పద్మావతి మొదలైన వారి ఆధ్వర్యంలో విజయం సాధించిన పిల్లలకు అభినందనలు తెలిపి వారికి బహుమతులు పంచారు. విద్యార్థిని విద్యార్థుల తలిదండ్రులకు సన్మానం చేశారు కళాశాల సిబంది .

# జర్నలిస్టు ఆరే శరత్‌కు దళిత రత్న అవార్డు ప్రదానం

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పొన్నం**

**వాస్తవం : హుస్నాబాద్ :**

హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టు ఆరే శరత్‌కు ఉత్తమ జర్నలిస్ట్ – దళిత రత్న అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రదానం చేసింది. గత పదేళ్లుగా పాత్రికేయునిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న శరత్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. కాగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ అల్లిబిల్లి మహేందర్ చేతుల మీదుగా శరత్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి ఆరే కిషోర్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ... తన సేవలను గుర్తించి ఈ అవార్డు అందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తనకు






సహకరించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు స్వీకరించిన అనంతరం హైదరాబాదులోని మంత్రి క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, శరత్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

### ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల

### నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలి

**శంకరపట్నం : వాస్తవం :**



తెలంగాణలో మార్చి 2024 తర్వాత రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ప్రభు త్వం నిర్లక్ష్యం చేస్తుందని, దీంతో ఎంతో మంది అవస్థలు పడుతున్నారని తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో మధ్యా హ్నం భోజన సమయం విరామంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష కార్య దర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా జిల్లాలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు గెజిటెడ్ అధికా రులు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

**విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం..**

**వాస్తవం : చిగురుమామిడి:**

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట దగ్ధమైన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో చోటు చేసుకుంది.ఇక వివరాల్లోకి వెళితే నవాబుపేట గ్రామానికి చెందిన బొల్లి సంపత్ తండ్రి లింగయ్య అనే రైతు వ్యవసాయ భూమి పక్కన ఉన్న వేరొక రైతు వ్యవసాయ భూమిలో నిర్మించిన కోళ్ల ఫారం కోసం బొల్లి సంపత్ వ్యవసాయ భూమిలో నుండి విద్యుత్ సరఫరా కరెంట్ తీగలను ఏర్పాటు చేశారు.కానీ అవ్వి నామమాత్రంగానే కర్రల సాయంతో నాటి ఏర్పాటు చేశారు.బుధవారం మధ్యాహ్నం దాదాపు ఒంటిగంట సమయంలో సంపత్ వ్యవసాయ భూమిలో నుండి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల రాపిడితో నిప్పు రవ్వలు ఏర్పడి మొక్కజొన్న పంటపై పడడంతో పంట కాలిపోయింది.ఇది గమనించిన రైతు సంపత్ గ్రామ సర్పంచ్ గుల్ల రజిత రాజుకు తెలుపగా అక్కడికి వెంటనే చేరుకుని సంబంధిత అగ్నిమాక,రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పివే శారు.అయితే గతంలోనే పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు కరెంటు తీగల సమస్య తెలిపినప్పటికి



విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తద్వారా ఇప్పుడు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరిగి పంట నష్టపోయామని రైతు తల్లిదండ్రులు లింగయ్య–లక్ష్మీ బోరున విలపిస్తున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతున్నారు.ఈ ఘటనా స్థలానికి జీపిఓ శ్రీనివాస్ చేరుకుని దగ్ధమైన పంటను పరిశీలించారు.

# మహిళల ఆకాంక్షల ప్రతిబింబం

**వడివడిగా మహిళా కోటా**
**నారీ శక్తి వందన అమలే లక్ష్యం**
**2029 ఎన్నికలకే ఈ చట్టం అమలుకు నిర్ణయం**
**3 రోజులు..3 కీలక బిల్లులు**
**నేటి నుంచి పార్లమెంటు భేటీ**

**ఢిల్లీ:** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను సాధ్యమైనంత వేగంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో నేటి (గురువారం) నుంచి మూడు రోజుల పాటు పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకంగా కొలువుదీరనున్నాయి. ఈ మూడు రోజుల్లో మూడు కీలక అంశాలపై చర్చించనున్నారు. సాధ్యమైనంత వేగంగా కోటా అమలు చేయడమే ఈ ప్రత్యేక భేటీ లక్ష్యమని కేంద్రం తెలిపింది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం కోటాను అమలు చేయాలని నిర్ణయించింది. రాజ్యాంగంలోని 106వ రాజ్యాంగ సవరణ కింద తీసుకువచ్చిన 'నారీ శక్తివందన అధినియం' వాస్తవానికి 2023, సెప్టెంబరులోనే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఆమోదం పొందింది. 2023, సెప్టెంబరు 20న లోక్‌సభ 454 అనుకూల ఓట్లతో దీనికి ఆమోదం తెలిపింది. కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే వ్యతిరేకించారు. రాజ్యసభలో అయితే.. 214 మంది సభ్యులు అదే ఏడాది సెప్టెంబరు 21న ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం.. సెప్టెంబరు 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారింది. దీని ప్రకారం.. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అందివచ్చింది. అయితే.. ఈ చట్టం అమలుకు కొన్ని నిబంధనలు ఏర్పరిచారు. వీటి ప్రకారం.. 2034 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. అదేసమయంలో కొత్తగా జనాభా లెక్కలను



అనుసరించే ఈ రిజర్వేషన్‌ను అమలు చేయాలని చట్టంలో పేర్కొన్నారు. దీంతో మహిళా రిజర్వేషన్ అమలు కోసం సుదీర్ఘకాలం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023లో చేసిన చట్టంలో పేర్కొన్న నిబంధనలను సవరించి.. 2029 ఎన్నికల నుంచే మహిళలకు కోటా ఫలాలు అందించే ప్రధాన లక్ష్యంగా నేటి నుంచి 3రోజుల పాటు పార్లమెంటును సమావేశపరుస్తున్నారు. తద్వారా గత చట్టంలోని 3రాజ్యాంగపరమైన నిబంధలను సవరించి.. కోటా అమలుకు ఉన్న అడ్డంకులను అధిగమించాలని కేంద్రం భావిస్తోంది.

## ఇంటర్‌లో 463 మార్కులు

**-రాష్ట్రస్థాయి ర్యాంకర్‌ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే నరేందర్**
**-32వ డివిజన్ బీఆర్ఎస్ నేత డికొండ ప్రవీణ్ కుమార్తెకు సన్మానం**



**వాస్తవం: వరంగల్ ప్రతినిధి:**

వరంగల్ 32వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు డికొండ ప్రవీణ్ కుమార్తె ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో 463 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంక్ దక్కించుకోవడం పట్ల గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విద్యార్థినిని శాలువాతో సత్కరించిన ఆయన, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందిస్తూ.. పిల్లల విద్యలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి మంచి ఫలితాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని నరేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## చదువే పేదరికాన్ని దూరం చేస్తుంది

**చదువులకు దాతల సహకారం మరువలేనిది**
**వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ ఆశాలత**

**చర్ల : వాస్తవం**

చదవే పేదరికాన్ని పారద్రోలుతుందని, విద్యార్థుల చదువులకు దాతల సహకారం మరువలేనిదని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సుక్మా జిల్లా కుంట గ్రామానికి చెందిన ఇందన అప్పారావు జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు ఇందన రాంబాబు - వరలక్ష్మి దంపతులు వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం, పండ్లు, స్వీట్స్ అందచేసారు. ఈ సందర్భంగా కొమరం భీం విద్యార్థి నిలయం ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్ అధ్యక్షతన



జరిగిన సమావేశంలో ఆశాలత పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి చదువులపై దృష్టి సారించాలని, చదువుతోనే పేదరికం దూరమవుతుందన్నారు. ఇందుకు మనకు అనేక ఉదాహరణలు కనపడుతున్నాయని, వారిని ఆదర్శంగా తీసుకొని చదువులపై దృష్టి సారించింది ఉన్నత స్థితికి చేరుకోవాలని విజ్ఞప్తి చేసారు. పేద విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కదాతకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచే విద్యార్థులు ఇందుకు అనుగుణంగా ప్రవర్తించి తల్లిదండ్రులతో పాటు సంస్థకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీ కృష్ణ, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యురాలు పోలిన రమాదేవి, వనవాసీ జిల్లా సహ సంఘటనా కార్యదర్శి గొంది శోభన్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## మార్కెట్లలో రైతుల సమస్యలు పరిష్కరించాలి

**-తెలంగాణ రైతు సంఘం కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**



**వాస్తవం : వరంగల్ ప్రతినిధి:**

మార్కెట్లలో రైతులు పంటలు అమ్ముకునే సమయంలో ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు. వీటిని వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ ఛైర్మన్ కోదండరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు పంట అమ్మడానికి వచ్చిన రైతులకు పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించడం లేదు అని వివరించారు.

## నారా లోకేష్ ఎంపికపట్ల మంత్రి, ఎమ్మెల్యే అభినందనలు



**గోడిశలపల్లిలో సంబరాలు**

**వాస్తవం : డి. హిరేహాళ్ ఏప్రిల్ 15**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ బాబును నియమించడం పట్ల ఆపార్టీ నాయకులు రాయదుర్గం నియోజకవర్గంలో సంబరాలను వైభవంగా నిర్వహించారు. మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డి హిరేహాళ్ మండలం గుడిసెలపల్లి గ్రామంలో భారీ ఎత్తున బాణసంచా కాల్చుతూ కార్యకర్తల కోలాహలం మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. లోకేష్ బలమైన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరో 30 ఏళ్లపాటు మరింత పటిష్టపడుతూ ముందడుగు వేస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు లోకేష్ అని ప్రశంసించారు. యువగళం ద్వారా అన్ని వర్గాల వారితో నేరుగా మమేకం కావడంతో పాటు జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు,మండల పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్, టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరి,ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.